అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సిరికొండ మండలాభివృద్ధికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ, మార్చి 10: సిరికొండ మండలాభివృద్ధికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. సిరికొండ మండల కేంద్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ₹కోటి 43లక్షలతో ఆరోగ్య ప్రాథమిక కేంద్రం మంజూరువ్వగా, ₹20లక్షలతో భవన నిర్మాణానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, సిరికొండ మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నేడు ₹20లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. అనంతరం రూ.12లక్షలతో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణ భూమి పూజచేశారు. ఇక్కడ డీఎల్పీవో ఫణిందర్, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ తుకారం, బీఆర్ఎస్ నాయకులు సూర్యకాంత్, పెంటన్న, ఏక్‌బాల్, ఎర్రగోళ్ల రాజన్న, కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమామ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంతో ప్రశాంతత

బోథ్, మార్చి 10: ఆధ్యాత్మిక మార్గంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. కౌత (బీ) గ్రామంలో నిర్వహించిన శబరిమాత వ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని పల్లకీ ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు.

విద్యార్థుల ప్రాణాలు

ప్రభుత్వానికి పట్టదా?

మాట్లాడుతున్న జాదవ్ మహేందర్

నేరడిగొండ, మార్చి 10: ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ కారణాలతో రోజురోజుకు విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వానికి పట్టదా? అని లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ మండిపడ్డారు. సోమవారం ఆయన నేరడిగొండలో విలేకరులతో మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు తరచూ జరుగుతున్న ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరువైందన్నారు. ఇచ్చోడ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థిని చిక్రం లాలిత్య అనుమానాస్పదంగా మృతి చెందడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి పాండు, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి వసంత్‌నాయక్, మండల ఇన్‌చార్జి సందీప్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

ఎదులాపురం, మార్చి10: చనిపోయిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, టీజీవీపీ సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్గ్రేషియాతోపాటు ఐటీడీఏ సంస్థలో ఒకరికి ఉపాధి కల్పించాలన్నారు. ఇక్కడ పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్, జిల్లా ఉపాధ్యక్షురాలు దీపాలక్ష్మి, జిల్లా నాయకులు వెంకటేశ్, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కో కన్వీనర్ సాయి, సక్కు, గణేశ్, సాయి, కిరణ్, నగేష్, విశాల్, తరుణ్, మహేశ్, టీజీవీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొట్టురి ప్రవీణ్ ఉన్నారు.

వన్యప్రాణుల ప్రాణులను కాపాడడంలో నిర్లక్ష్యం

ఖానాపూర్/ఖానాపూర్ రూరల్, మార్చి 10: కవ్వాల్ అభయారణ్యంలో వన్యప్రాణులను కాపాడడంలో అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నట్లు పలువురు జంతు ప్రేమికులు, ప్రజల ఆరోపణలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడు–పాత తర్లపాడు గ్రామాల మధ్య ఉన్న చింతల్ చెరువులో వారం క్రితం మృతి చెందిన మనుబోతు(నీలుగాయి) ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. దాహార్తి తీర్చుకోవడానికి వచ్చి నీటిలో మృతి చెందిన మనుబోతు కళేబరం కుళ్లిపోయినప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆ మార్గం గుండా వేళ్లే ప్రయాణికులు సోమవారం దుర్వాసన తీవ్రంగా రావడంతో ఇబ్బందులకు గురైయ్యారు. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో అడవిలో జంతువుల దాహార్తి తీర్చేందుకు అటవీశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామాల్లోకి, చెరువుల వద్దకు వస్తుంటాయని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మహిళలకు టిఫిన్ బాక్స్‌లు అందజేస్తున్న ఐటీడీఏ పీవో

ఉట్నూర్, మార్చి10: గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. సోమవారం స్థానిక పీవో క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మాట్లాడారు. ప్రతి అర్జీదారుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇక్కడ ఏపీవో వసంత్‌రావు, అదనపు వైద్యాధికారి మనోహర్, ఈఈ తానాజీ, ఏవో దామోదరస్వామి, మేనేజర్ శ్యామల, డీపీవో ప్రవీణ్, జేడీఎం నాగభూషణం, అధికారులు, తదితరులు ఉన్నారు.

మహిళల ప్రాధాన్యత వెలకట్టలేనిది

సమాజంలో మహిళల ప్రాధాన్యత వెలకట్టలేనిదని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. సోమవారం పీవో క్యాంప్ కార్యాలయంలో ఐటీడీఏ కార్యాలయానికి సేవలందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్కరించారు. అనంతరం వారికి టిఫిన్ బాక్స్‌లు అందజేశారు. ఇక్కడ మహిళలు, ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

ఆదర్శం.. సావిత్రీబాయి ఫూలే

- జిల్లా వ్యాప్తంగా వర్ధంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు

దస్తురాబాద్: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే వర్ధంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పూలే చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు విద్యనందించేందుకు పూలే అందించిన సేవలను వారు కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

దస్తురాబాద్, మార్చి10: పెర్కపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వెంకట్రాజం పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఉపాధ్యాయురాలు రాధిక, విద్యార్థులు ఉన్నారు.

ఉట్నూర్ రూరల్, మార్చి 10: గంగన్నపేట్‌లో నేతకాని సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సంఘం నాయకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మహేందర్, నేతలు గంగరాజు, రాజమల్లు జాడీ, రాంచందర్, బక్కన్న, వెంకటి, లక్ష్మణ్, మల్లయ్య, అరుణ్, సంపత్, రాజన్న, గంగారాం, లక్ష్మి ఉన్నారు.

నిర్మల్ అర్బన్, మార్చి 10: నిర్మల్ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భం గా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

ఎదులాపురం, మార్చి10: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే, సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రకటించి గౌరవించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ ఆవరణలో జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఇక్కడ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న సేన్డే, రాష్ట్ర కోశాధికారి సతీశ్‌గురుణులే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ ఉమేశ్‌రావు డోలే, మాలీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ అంబేకర్, కార్యవర్గ సభ్యులు అనిల్ కొట్రంగే, శీనుఆచారి, హరీశ్ గురునులే, భాస్కర్ ప్రధాన్, నందిని గురునులే ఉన్నారు.

ఉట్నూర్, మార్చి10: సావిత్రీబాయి పూలేను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో వెడ్మ ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ప్రజా సేవ కోసం వెడ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎదులాపురం: పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న సభ్యులు

ఉట్నూర్ రూరల్: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

తలమడుగు, మార్చి 10: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదిలాబాద్ ఏటీడబ్ల్యూ రాథోడ్ అనిల్‌కుమార్ సూచించారు. సోమవారం ఝరి పూనగూడ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరుతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట హెచ్ఎం సరస్వతి, వార్డెన్ రాము, టీచర్లు ఉన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్: వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 10 : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ, భూ సంబంధిత, అటవీ, వ్యవసాయం, డబుల్ బెడ్రూం ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డుల వంటి దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకల్యాణి పాల్గొన్నారు.

విముక్తి కల్పించాలి

దళిత బంధు కారణంగా తమ 14 కుటుంబాలను కుల బహిష్కరణ చేశారు. కుల బహిష్కరణ నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ లక్ష్మణచాంద గ్రామానికి చెందిన 14 కుటుంబాల సభ్యులు సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

బాలశక్తి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

బాలశక్తి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ విజన్ కంటి దవాఖాన డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి అందించిన వాహనాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడారు. మహోన్నతమైన బాలశక్తి కార్యక్రమానికి ఈ వాహనం విద్యార్థుల సంక్షేమానికి ఆరోగ్య రక్షణ, విద్యా ప్రోత్సాహానికి మరింత తోడ్పాటుగా నిలుస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఇక్కడ డీఈవో రామారావు, రాజేందర్, డీఆర్డీవో విజయలక్ష్మి ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మహిళలందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వైద్యులు కలెక్టర్‌కు బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ డీఎంహెచ్‌వో రాజేందర్, డీసీహెచ్ఎస్ సురేశ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

సోన్, మార్చి 10: మహిళలు క్రీడా పోటీల్లో పాల్గొని ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురుస్కరించుకొని నిర్మల్ మండలం కొండాపూర్ సమీపంలో గల నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడలశాఖ ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిశోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు, కమిటీ సభ్యులు

అర్జీలు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

ఎదులాపురం, మార్చి10: ప్రతీ సోమవారం ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్‌కుమార్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన 90దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మహిళా ఉద్యోగులు వేధింపులకు గురయితే ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీకి (ఐసీసీ) లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, మహిళా, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోష్ (లైంగిక వేధింపుల నివారణ చట్టం–2013)పై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళా హెల్ప్‌లైన్ నంబర్181, డయల్ 100, వెబ్‌సైట్ (www.shebox.nic.in) ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే ఎల్‌సీసీ (లోక్ కంప్లైంట్ కమిటీ) చైర్‌పర్సన్ పీ భావనాసింగ్,(న్యాయవాది), కో చైర్‌పర్సన్‌గా మంజులత (లీగల్ కౌన్సిలర్), సభ్యులుగా భగత్ సునీతాకుమారి (డీఎస్పీడీవో), డాక్టర్ సాధన (డిప్యూటీ డీఎంహెచ్‌వో) ఎం ఉమా దేవి,(సీడీపీవో ఉట్నూర్) ఉదయశ్రీ (సేక్టోరియల్ అధికారి) ఈ ఉమాదేవి, టౌన్ లెవల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్, ఎం సబిత జిల్లా సంక్షేమ అధికారి(ఎక్స్‌అఫీషియో)ని సోమవారం కలెక్టర్ అధ్యక్షతన నియమించారు. ఇక్కడ డీఎల్ఎస్ఏ కార్యదర్శి భోనగిరి సౌజన్య, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏసీడీపీవో మిల్కా, తదితరులు ఉన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ఉట్నూర్, మార్చి10: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో పీవీటీజీ మెస్రం మనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కొమురంభీం ప్రాంగణంలోని ఉమ్మడి జిల్లాస్థాయి తుది బాలుర క్రీడార పాఠశాలల ఎంపిక పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడలతో విద్యా, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇక్కడ జిల్లా క్రీడాధికారి పార్థసారథి, మీనా రెడ్డి, జీవరత్నం, ఏటీడీవో క్రాంతికుమార్, హేమంత్, హెచ్ఎం రాథోడ్ ఉత్తం, లక్ష్మణ్, రవీందర్, యాదవ్‌రావు, సుజాత, ప్రేంసింగ్, గంగారాం, కోచ్‌లు సునంద్, శివకృష్ణ, శేఖర్, సాహుల్ ఉన్నారు.

ఉట్నూర్ ఇన్‌చార్జి డీడీగా అంబాజీ బాధ్యతల స్వీకరణ

ఉట్నూర్, మార్చి 10: ఉట్నూర్ ఐటీడీఏ గిరిజన సంక్షేమశాఖ ఇన్‌చార్జి డీడీగా అంబాజీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాను కలిసి బొకే అందించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎర్రయ్య గత నెల 28న రిటైర్డ్ కావడంతో నిర్మల్ డీటీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న అంబాజీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. దిలీప్ కుమార్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యాక, ఏడు నెలలుగా ఈ పోస్ట్ ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. అనంతరం హైదరాబాద్‌లోని గ్రామీణ ఉపాధిహామీలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎర్రయ్యను నియమించగా నాలుగు రోజులకే రిటైర్డ్ అయ్యారు. అనంతరం అంబాజీని ఇన్‌చార్జిగా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

భైంసా, మార్చి 10: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రామరావు పటేల్ పేర్కొన్నారు. సోమవారం అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేయగా, ఆయన హాజరై మాట్లాడారు. ఇక్కడ లోకేశ్వరం ఎంఈవో చంద్రకాంత్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నవీన్, శంకర్, బాజిరెడ్డి, వినోద్, ధర్మాజీ, రవికాంత్, మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు, సీనియర్ నాయకులు సాంవ్లీ రమేశ్, సిరం సుష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

అగ్గి తెగులు నివారణకు చర్యలు

ముథోల్, మార్చి 10: వరిలో అగ్గి తెగులు నివారణకు రైతులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏఈవో ఋషికేష్ సూచించారు. సోమవారం గన్నోరా, విట్టోలి, రువ్వితోపాటు తదితర గ్రామాల్లో వరి పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాతావరణ పరిస్థితులతో అగ్గితెగులు వ్యాపించిందన్నారు. నివారణకు ట్రైసైక్లాజోల్ ఎకరాకు 120గ్రాములు లేదా ట్రైసైక్లాజోల్ + పికాక్సిస్ట్రోబిన్ 400ఎంఎల్ పిచికారీ చేయాలన్నారు. యూరియాను మితంగా వాడాలన్నారు. ఎకరాకు 25కిలోల పొటాష్ తప్పకుండా వాడాలన్నారు.

సమన్యాయం చేయాలి

నార్నూర్,మార్చి10: ఎస్సీ వర్గీకరణలో ప్రతిపాదన లోపాలను సరిచేసి అన్ని కులాలకు సమన్యాయం చేయాలని మహార్/నేతకానీ ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు సోమవారం హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహార్/నేతకాని కులాలకు ఎస్సీ(సీ) రిజర్వేషన్ ఏడు శాతం పెంచాలని కోరారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇక్కడ కార్మన్‌కార్ బ్రిజ్జిలాల్, నాగోరావ్ జాడే, అనిల్ కాంబ్లే, కోలెట్కర్ పరమేశ్వర్, రమేశ్, తదితరులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా

ఎదులాపురం, మార్చి 10 : ఆదిలాబాద్ రూరల్ పరిధిలోని నిషాన్ ఘాట్ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం నిషాన్ ఘాట్ వాసులతో సీపీఐ కార్యదర్శి బాత్తుల గంగారెడ్డి, సహాయ కార్యదర్శి మెస్రం భాస్కర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్కా దేవిదాస్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గేడం కేశవ్, ప్రజా నాట్య మండలి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ స్వామి పాల్గొన్నారు.

నారీ శక్తి అవార్డుల ప్రదానం

నిర్మల్ అర్బన్, మార్చి 10: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని విశ్రాంతి భవనంలో పాటే మా ప్రాణం సంగీత అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళలకు నారీ శక్తి అవార్డులను అందజేశారు. ఇక్కడ కృష్ణం రాజు, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రెడ్డి, ఎంసీ లింగన్న పాటే మా ప్రాణం సంగీత అకాడమి వ్యవస్థాపక అధ్యక్షుడు చెనిగారపు నాగరాజు, నవ్య, శ్రీకాంత్, వాణిశ్రీ, కవిత, మమత, మంజుల తదితరులు ఉన్నారు.

దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లాలి

ఎదులాపురం, మార్చి 10: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని డీఈవో ప్రణీత పేర్కొన్నారు. సోమవారం ఆదిలాబాద్ భవిత కేంద్రంలో అలిమ్‌కో కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ, రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గత జులైలో నిర్వహించిన నిర్ధారణ శిబిరంలో ఎంపికైన దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఇక్కడ ఎంఈవో సోమయ్య, సెక్టోరియల్ ఆఫీసర్ సుజాత్ ఖాన్, డైట్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కిరణ్, భవిత కేంద్రం సిబ్బంది ఉన్నారు.

గ్రూప్-1లో ఫలితాల్లో ప్రతిభ

కార్తీక్‌రెడ్డి

సచిన్‌రెడ్డి

తాంసి, మార్చి 10: గ్రూప్–1 పరీక్ష ఫలితాలో తాంసి మండలానికి చెందిన సురకుంటి సచిన్ రెడ్డి 454.5 మార్కులు సాధించి ప్రతిభను ప్రదర్శించారు. మాజీ ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్‌రెడ్డి కుమారుడైన సచిన్‌రెడ్డి ఈ విజయంతో తన కుటుంబానికే కాకుండా బండల్ నాగపూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. అనంతరం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించారు. అలాగే భీంపూర్ మండలం కరంజి(టీ) గ్రామానికి చెందిన ఎల్టి కార్తీక్ రెడ్డి (సుదర్శన్‌రెడ్డి కుమారుడు) గ్రూప్–1 పరీక్షలో 442.5 మార్కులు సాధించారు. కార్తీక్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

డీఎంహెచ్‌వోకు ప్రశంస

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 10: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లో గల మహిళా శక్తి క్యాంటీన్‌లో జిల్లా అధికారులకు వంటల పోటీలు నిర్వహించారు. కాఫీ, మ్యాగీ చేయడం వంటి పోటీల్లో రాణించిన డీఎంహెచ్‌వో రాజేందర్‌ను కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీహెచ్ఎస్ డా సురేశ్, ఆర్‌అండ్‌బీ పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులు అశోక్‌కుమార్, శంకరయ్య, డీపీఆర్వో విష్ణువర్ధన్, ఏవో సూర్యారావు, అధికారులు ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఇంద్రవెల్లి, మార్చి10: గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పీఆర్ డీఈ పవార్ రమేశ పేర్కొన్నారు. కొబ్బాయిగూడలో సీసీ రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టులకు పలు సూచనలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నేరడిగొండ, మార్చి 10: మండలంలోని వడూర్‌కు చెందిన బొడిగె గణేశ్ (26) స్వగ్రామం నుంచి గణేశ్ నిర్మల్‌కు అర్ధరాత్రి తన బైక్ మీద వెళ్తున్నాడు. దూదిగండి సమీపంలో గుర్తు తెలియని వాహనానికి వెనుక నుంచి వేగంగా ఢీ